క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



హన్మకొండ: హనుమకొండ కనకదుర్గ కాలనీలోని స్వగృహంలో సోమవారం జరిగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అందించారు. వేలేరు, ధర్మసాగర్, స్టేషన్ ఘనపూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, రఘునాథ్‌పల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన 19మంది లబ్ధిదారులకు రూ.5,69,500 విలువగల చెక్కులను అందించారు.

అధ్వానంగా ప్రభుత్వ పాఠశాలలు

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు పాఠశాలల పరిస్థితిపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు 4వ బహిరంగ లేఖను హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో 17 హైస్కూళ్లు, 80 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. చాలా పాఠశాలల్లో కనీస వసతులు లేవని, ఉపాధ్యాయుల కొరత, సౌకర్యాల లేమితో నాణ్యమైన విద్య అందడం లేదని పేర్కొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నయీంనగర్: మోటార్ మెకానిక్‌గా పనిచేస్తున్న కిర్ని ప్రసాద్ కిడ్నీల సమస్యలతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. హనుమకొండ మర్కజీ స్కూల్ 1992 -93లో పదవ తరగతి మిత్ర బృందం సభ్యులు రెడ్డిపురంలో నివసిస్తున్న ప్రసాద్ కుటుంబానికి రూ.38 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడికి భార్య, కూతురు ప్రణీత ఉంది. కార్యక్రమంలో గుంటి రామారావు, గుంటి కృష్ణారావు, వాడిక సురేష్, మిన్ను, పైడిపాల అశోక్, రవీందర్, పోతుల రామకృష్ణ, రాజబాబు, ఉపేందర్, రాజేంద్రప్రసాద్, హరి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల అందజేత



హసన్‌పర్తి: రోటరీ క్లబ్ హనుమకొండ, రోటరీ క్లబ్ చీరాల (ఆంధ్రప్రదేశ్) సంయుక్త ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హనుమకొండ, చీరాల రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు సంద్రసాని నరేష్, బాబురావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ ముందు వరుసలో ఉంటోందని వివరించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రవీందర్, సభ్యులు సతీష్, ప్రభాకర్, మనోహర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా భిక్షపతి



హసన్‌పర్తి: తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన దీకొండ భిక్షపతి నియమితులయ్యారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం సోమవారం ప్రకటించారు.

ఘనంగా యోగా దినోత్సవం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా యోగా దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు.

రేపు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..

ఎంజీఎం: హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వికాస తరంగణి అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ తెలిపారు. ఈమేరకు యోగా దినోత్సవ కరపత్రాలను నగరంలోని ఐఎంఏ హాల్‌లో సోమవారం ఆవిష్కరించారు. వేడుకలకు ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, పోలీసు కమిషనర్ రంగనాథ్, అమెరికా వికాస తరంగణి అధ్యక్షుడు కృష్ణకాంత్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చాడ సురేష్‌రెడ్డి, సెక్రటరీ పాకాల దయాకర్‌రెడ్డి, తనుజ, ఉమాదేవి, తిరుమల్‌రావు, పోశాల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తప్పిన పెనుప్రమాదం

కాజీపేట అర్బన్: లారీకి బ్రేకులు ఫెయిల్ కాగా, అప్రమత్తమైన కర్రల లోడ్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్.. డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటన సోమవారం హంటర్‌రోడ్డు సీఎస్ఆర్ గార్డెన్స్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెనుప్రమాదం తప్పింది. లారీని క్రేన్ సాయంతో పక్కకు జరిపి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుబేదారి పోలీసులు చర్యలు తీసుకున్నారు.



మామునూరు పీటీసీలో ప్రిన్సిపాల్ పూజ, ఎమ్మెల్యే అరూరి రమేష్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



మడికొండ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న సీఎండీ గోపాల్‌రావు, తదితరులు



సైన్స్ సెంటర్‌లో మొక్కలు నాటుతున్న సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్, తదితరులు

పర్యావరణంతోనే మానవ మనుగడ

హరిత దినోత్సవాన్ని నగర వ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ పర్యావరణంతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఎన్జీవోస్ కాలనీలోని ఈద్గాలో..



గోవిందరాజుల గుట్ట ఆలయ ప్రాంగణంలో..



హసన్‌పర్తిలో..



కరీమాబాద్: మామునూరు సబ్‌స్టేషన్‌లో..



మామునూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో..

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ఖిలా వరంగల్: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలు ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఫణి కుమార్‌కు ప్రజా సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్.రంగయ్య మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు 120 గజాల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. సాగర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, ప్రత్యూష, భవాని, సాంబమూర్తి, దుర్గయ్య, సాజియా, రాధిక, ప్రభాకర్, ఓదెలు, యాకూబ్‌పాషా, దివ్య, సరిత, జుబేదా, వాణి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మా స్థలాలకు రక్షణ కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నయీంనగర్: తమ ప్లాట్లకు రక్షణ కల్పించాలని సాయి భద్రకాళిమాత ప్లాట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రబెల్లి సత్యనారాయణ రావు కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్సు గ్రామ శివారు, ఖిలా వరంగల్ మండలం బొంది వాగు నుంచి గిరిజన యూనివర్సిటీ వరకు ఉన్న స్థలాల్లో కొన్ని సర్వే నంబర్లలో 20ఏళ్ల క్రితం పలు ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. నెల రోజులుగా కొంతమంది వ్యక్తులు వచ్చి తమకు చెందిన స్థలాల్లో గుడిసెలు వేసి దౌర్జన్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తూముల రాజ్‌కుమార్, కట్కూరి కృష్ణ, సట్ల సూర్యానారాయణ, సుంకరి సుధాకర్, పాటి లక్ష్మీనర్సింహరావు, టి.రాంగోపాల్‌రావు, దిడ్డి సాంబయ్య, సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా



మాట్లాడుతున్న డీఈఓ ఎండీ అబ్దుల్‌హై

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన టీఎల్ఎం మేళా ఆకట్టుకుంది. మండల స్థాయిలో గెలుపొందిన సుమారు 134 ఎగ్జిబిట్లను ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ విభాగంలో రెండు చొప్పున ఉత్తమ ఎగ్జిబిట్లను రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్. జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ కో-ఆర్డినేటర్ బి.రాధ తదితరులు పాల్గొన్నారు. గణితం విభాగంలో హసన్‌పర్తి మండలం మునిపల్లి స్కూల్ టీచర్ సుజాత రూపొందించిన రోబో 6.0కు ప్రథమ బహుమతి లభించింది. పరిసరాల విజ్ఞానం విభాగంలో కొత్తూరు ఉర్దూ మీడియం స్కూల్ టీచర్ అయేషా ఫర్హీన్‌కు ద్వితీయ బహుమతి, ఉర్దూ విభాగంలో కాజీపేట బాలికల ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన అమీనా అక్తర్ ఎగ్జిబిట్‌కు ప్రథమ బహుమతి, మచిలీ బజార్ స్కూల్ టీచర్ అజీత్ ఫాతిమాకు ద్వితీయ బహుమతి వచ్చింది.

ఎమ్మెల్యే నరేందర్ క్షమాపణ చెప్పాలి

నయీంనగర్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 24 గంటలలోగా ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్ని యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన అన్ని యూనియన్ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. గత రెండు రోజులుగా తూర్పు నియోజకవర్గ పరిధిలో జరిగిన జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండించిన యూనియన్ నాయకులు.. ఈ విషయాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు నివేదించి చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డం రాజిరెడ్డి, బీఆర్ లెనిన్, జి.మధు, సుధాకర్, దయాసాగర్, ఎం.సుధాకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



క్షమాపణ చెప్పాలని నినదిస్తున్న జర్నలిస్టులు

పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ సిద్దార్థనగర్ కాలనీలో ఓ ఇంటిలో రహస్యంగా పేకాట ఆడుతున్నట్లుగా అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ జితేందర్ రెడ్డి తెలిపారు. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర్‌నాథ్ రెడ్డి ఇంట్లో కొంతమంది వ్యక్తులు కొద్దిరోజులుగా పేకాట ఆడుతున్నట్లుగా అందిన సమాచారం మేరకు దాడి చేసి రూ.16,970 నగదు, ఐదు స్మార్ట్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ప్లేకార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు దేవ మధు, బొల్లెద్ద రాజేశ్వర్ రెడ్డి, ఇనుగాల నిరంజన్ రెడ్డి, దొండపాటి ప్రభాకర్ రెడ్డి, పాశి శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. దాడుల్లో సీఐలు కె.జనార్దన్ రెడ్డి, కె.శ్రీనివాస్ రావు, ఎస్సైలు లవన్ కుమార్, బి.శరత్, డి.రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

డబుల్ బెడ్రూం సాధనకు బస్సుయాత్ర

హన్మకొండ చౌరస్తా: నిరుపేదలకు ఇంటి స్థలం, నిర్మాణం పూర్తైన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు తలపెట్టిన బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ బాధ్యుడు వేల్పుల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండ చౌరస్తాలో బస్సుయాత్రకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యాత్ర 21వ తేదీన హనుమకొండకు చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం, కుమార్, ప్రేమ్‌కుమార్, చిరంజీవి, రజినీకాంత్, రాజే, సురేందర్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపు

హన్మకొండ: తపాలా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఎస్ఆర్ నేషనల్ స్కూల్‌లో ప్రత్యేక ఆధార్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల ఆధార్ కార్డు సవరణలు, బయోమెట్రిక్ అప్‌డేషన్ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ హరికృష్ణ, ఎస్ఆర్ స్కూల్ జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపాల్ అనితరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏబీఎస్‌బీ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

వరంగల్: అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏబీఎస్‌బీ) 73వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈమేరకు వార్షికోత్సవాల పోస్టర్లను పోచమ్మమైదాన్ జంక్షన్‌లో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సందీప్, భరత్, రాకేష్, వేణు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కార్మికులకు కూలి చెల్లించాలి

వరంగల్: తునికాకు కార్మికులకు కూలి డబ్బులు చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబర్ల రాజన్న, మొగిలి ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తునికాకు సేకరించి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ ఆదివాసీ, గిరిజనేతర పేద ప్రజలకు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

వరంగల్: ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా కృషి చేయాలని మిల్లత్‌రాబ్తా కమిటీ అధ్యక్షుడు కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా తెలిపారు. వరంగల్ ఎల్‌బీనగర్ మహెరున్నీస్సా మజీదు ప్రాంగణంలో ఓటర్ నమోదు, ప్రభుత్వ పథకాల వివరాల నమోదుకు ఉచిత హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఆదివారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఫుర్ఖాన్, పలు పార్టీల నాయకులు మహ్మద్ అయూబ్, హబీబ్‌ఖాన్, ఎండీ.సుభాన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎంఏ.తన్వీర్, నదీం బేగ్, సిరాజ్ అహ్మద్, తహశీర్ పాల్గొన్నారు.

కులవృత్తుల పథకం గడువు పెంచాలి

హన్మకొండ: బలహీన వర్గాలలోని కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం చేసే పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు ఈనెల 20న గడువు ముగుస్తుందని తెలిపారు. అయితే, సాంకేతిక కారణాలతో సర్వర్ డౌన్ కావడంతో చాలామంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోలేక పోయారని తెలిపారు. అలాగే, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందటంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వివరించారు. ఈక్రమంలో మరో నెల రోజులపాటు గడువు పొడిగించాలని కోరారు.

శ్వేతార్క ఆలయంలో ప్రత్యేక పూజలు

కాజీపేట: ఎండల తీవ్రత తగ్గి వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో పండితులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేపు సోమిడిలో ఎల్లమ్మతల్లి ఉత్సవాలు

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామశివారులో రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో డప్పు, వాయిద్యాలతో శివసత్తుల నృత్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

కాంట్రాక్టు అధ్యాపకుల ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ రెండోగేట్ ఎదురుగా సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 1,356 మంది కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరారు. ధర్నాలో జేఏసీ మహిళా కన్వీనర్ మధుశ్రీ, కో కన్వీనర్ మంజుల, బాధ్యులు సతీష్‌కుమార్, మధుకర్‌రావు, శ్రీధర్‌రావు, చంద్రశేఖర్, కల్పన, చీకటి శ్రీనివాస్, కవిత, శ్రీదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువ బాక్సర్లకు స్వాగతం

కాజీపేట రూరల్: హనుమకొండ జిల్లాకు చెందిన యువ బాక్సర్లకు కాజీపేట జంక్షనలో సోమవారం పలువురు స్వాగతం పలికారు.

నేడు విద్యా దినోత్సవం

కాళోజీ సెంటర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20న విద్యా దినోత్సవం నిర్వహించనున్నట్లు డీఈఓ వాసంతి తెలిపారు. నగరంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం 3గంటల నుంచి వేడుకలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

22న జాబ్ మేళా

కాళోజీ సెంటర్: వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ మహిళా అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించేందుకు ఈనెల 22న నగరంలోని ములుగు రోడ్డు ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవి తెలిపారు. వివరాలకు 77993 14685 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాళోజీ సెంటర్: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) స్పెషల్ ఆఫీసర్, పీజీ సీఆర్‌టీ, సీఆర్‌టీ, పీఈటీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల (యూఆర్‌సీ)లో స్పెషల్ ఆఫీసర్, సీఆర్‌టీల ఖాళీలను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీకి అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూలై 5వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని డీఈఓ వాసంతి తెలిపారు.

ఆ పాఠశాలలపై చర్య తీసుకోవాలి

కాళోజీ సెంటర్: ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు





కేక్ కట్ చేస్తున్న నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తదితరులు

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను హనుమకొండలోని డీసీసీ భవన్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే, వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కేక్ కట్ చేశారు. అలాగే, నగరంలో పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్

ప్రదీప్‌రావు పుట్టినరోజు సంబరాలు



వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జన్మదిన వేడులకలను సోమవారం రాత్రి వరంగల్ చౌరస్తాతో పాటు తూర్పులో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకలు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

\- సాక్షి నెట్‌వర్క్

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



హనుమకొండ డీఈఓ అబ్దుల్‌హైకి వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



హన్మకొండ అర్బన్: కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని, విద్యార్థులకు మెనూ బడ్జెట్‌ను పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ డీఈఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఎస్.రజిత మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతామని 2022, మార్చి 15న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటివరకు వేతనాలు పెంచలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైకి అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శాంత, అరుణ, అన్వర్, సుల్తాన, లక్ష్మి, సుశీల, సరోజన, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ అర్బన్: మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. తమ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను కార్మికులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సూచించారు. కేరళలో రోజుకు రూ.600 చెల్లిస్తున్నట్లుగా ఇక్కడ కూడా చెల్లించాలని కోరారు. అలాగే, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హైకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ప్రతినిధులు తోట భిక్షపతి, జక్కు రాజగౌడ్, రామ్మూర్తి, లలిత, అయిలయ్య, వసంత, లక్ష్మి పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కరీమాబాద్: రాష్ట్రంలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు కోరారు. ఈమేరకు కలెక్టరేట్‌లో ఏఓ శ్రీకాంత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతీ సంవత్సరం రూ.5 వేల కోట్లు కేటాయించాలని, వరంగల్ జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు విద్యార్థుల కోసం హాస్టల్ భవన నిర్మాణం కోసం 1.20 ఎకరాల స్థలాన్ని కేటాయించి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని, బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల లోన్ మున్నూరుకాపులకు కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దామరశెట్టి ఉత్తరయ్య, కటకం పెంటయ్య, పోతు కుమారస్వామి, చంద్రమౌళి, సుంకర వెంకటరమణ, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

వరంగల్: ప్రజా సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఎన్నికల హామీలను అమలు చేయడం లేదని సీఐటీయూ జిల్లా నాయకుడు అకెనపల్లి యాదగిరి విమర్శించారు. తెలంగాణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో పది రోజులుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించామని, సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సింగారపు బాబు, రమేష్, సురేష్, సుమన్, ప్రసంగి, రవి, కళావతి, షమీం, శీను, సుష్మిత, శైలజ, ఎస్కే పాషా, రాజలింగం, శివాజీ, ప్రవీణ్, ఉమ, మొగిలి, మధు, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు